అక్షర దర్బార్

www.aksharadarbar.com

voice of the people

వెల ₹5

శనివారం 5, ఏప్రిల్ 2025 | సంపుటి :02 | సంచిక :49 | పేజీలు :05


## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

- భద్రాద్రి జిల్లాలో 86 మంది లొంగుబాటు
- గత నెలలో 64 మంది సరెండర్
- నక్సలైట్లు జనజీవన స్రవంతిలో కలవాలి
- మల్టీజోన్-1 ఐజీ పీ చంద్రశేఖర్ రెడ్డి

2లో..

## మహనీయుడు జగ్జీవన్ రామ్

- హనుమకొండలో ఆయన విగ్రహ ఏర్పాటుకు కృషి..
- పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- ఘనంగా జగ్జీవన్ రామ్ 118వ జయంతి..



2లో..



# అందర్ బాహర్

## వరంగల్ జిల్లాలోని ఓ మండలంలో జోరుగా పేకాట

- మధ్యాహ్నం రెండు గంటల తర్వాత ఆట షురూ
- రోజు ఆట ద్వారా రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు చెల్లింపులు
- తమ పరిధిలో పేకాట నిర్వహణకు కొందరు పోలీసుల హెల్ప్!
- ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లకుండా ముందు జాగ్రత్తలు
- పేకాట నిర్వాహకుడు ఓ అడ్తీ వ్యాపారి.. ఆటకు ఎస్కార్ట్ ఏర్పాట్లు

2లో..

ఆన్ లైన్ గేమ్ లు, బెట్టింగులు అనేకమందిని బలి తీసుకుంటున్నాయి. సులువుగా డబ్బు సంపాదించాలనే అత్యాశతో చాలామంది ఆన్ లైన్ గేమ్ లు, బెట్టింగుల్లో పాల్గొని పెద్ద మొత్తంలో డబ్బు పోగొట్టుకుంటున్నారు. ఆన్ లైన్ గేమ్ లు, బెట్టింగ్ ల కోసం చేసిన అప్పు తీర్చలేని స్థితిలో కొందరు ఊపిరి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఆన్ లైన్ గేమ్ లు, బెట్టింగ్ లను ప్రభుత్వాలు తీవ్రంగా పరిగణిస్తున్నాయి. బెట్టింగ్ ల నియంత్రణ కోసం కొద్ది రోజుల క్రితం రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ అధికారులతో సిట్ ను కూడా ఏర్పాటు చేసింది. ఈ క్రమంలో ప్రభుత్వ నిర్ణయాన్ని అమల్లో పెట్టేందుకు ఆన్లైన్ గేమ్లు బెట్టింగ్ లపై పోలీసు ఉన్నతాధికారులు ఉక్కు పాదం మోపే దిశగా ముందుకు వెళ్తుంటే క్షేత్రస్థాయిలోని కొందరు పోలీసులు తమ స్వప్రయోజనాలే లక్ష్యంగా భావిస్తున్నట్లు తెలుస్తుంది. దీంతో ప్రభుత్వ ఆశయం నీరుగారి పోతుండగా గేమ్ లు సీక్రెట్ గా కొనసాగుతున్నట్లు కనబడుతుంది. ప్రధానంగా వరంగల్ జిల్లాలోని ఓ మండలంలో ఈ పరిస్థితి నెలకొన్నట్లు తెలిసింది. ఆధునిక క్యాసినోలు, ఆన్ లైన్ గేమ్ లలో విస్తృతంగా ఆనందించబడే అందర్ బాహర్ (లోపల బయట) పేకాట ఇక్కడ 'ఎప్పటినుంచి అనేది కాదు పందెంలో గెలిచిందెవరు' అనే రీతిలో నడుస్తున్నట్లు సమాచారం. ప్రతిరోజు సుమారు రూ.10 నుంచి రూ.15 లక్షల వరకు ఈ ఆట ద్వారా చెల్లింపులు జరుగుతున్నట్లు తెలిసింది. పోలీస్ ఉన్నతాధికారులకు దృష్టికి వెళ్లకుండా క్షేత్రస్థాయిలోని కొందరు పోలీసుల సహకారంతో ఈ అందర్ బాహర్ పేకాట ఇటీవల కాలంగా వివిధ పంట్ల తోటలు, అడవిలో సాగుతున్నట్లు సమాచారం.

- అక్షరదర్బార్, వరంగల్

# బియ్యం కయ్యం !

## కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ ..

- సన్నబియ్యం పంపిణీపై క్రెడిట్ ఫైట్
- వరంగల్‌లో రేషన్ షాపులను సందర్శించిన కమలదళం
- మోడీ చిత్రపటాలు పెట్టాలంటూ నేతల డిమాండ్
- వ్యతిరేకించిన కాంగ్రెస్ శ్రేణులు ..
- రెండు పార్టీల మధ్య మాటల యుద్ధం
- రాష్ట్రంలోనూ పలుచోట్ల ఘర్షణ వాతావరణం..
- తూర్పులో మంత్రి కొండా సురేఖ బియ్యం పంపిణీ ..

3లో..



## నమ్మకమైన నేస్తం దేవినాథ్ ..

- విశ్వాసం, విశ్వసనీయతకు మారు పేరుగా దేవినాథ్ చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్..
- పరకాలలో 4 బ్రాంచీలతో మొదలైన ప్రస్థానం
- అనతికాలంలోనే 30 శాఖలుగా విస్తరణ..
- 4 వందల మంది ఖాతాదారుల నమ్మకం చూరగొన్న డైరెక్టర్ వెల్దండి స్వామి
- కేసులు.. ఫిర్యాదులకు దూరంగా చందాదారుల్లో భరోసా..

5లో..



అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక



# అందర్.. బాహార్..!

- వరంగల్ జిల్లాలోని ఓ మండలంలో జోరుగా పేకాట
- మధ్యాహ్నం రెండు గంటల తర్వాత ఆట షురూ
- రోజు ఆట ద్వారా రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు చెల్లింపులు
- తమ పరిధిలో పేకాట నిర్వహణకు కొందరు పోలీసుల హెల్ప్!
- ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లకుండా ముందు జాగ్రత్తలు
- పేకాట నిర్వాహకుడు ఓ అడ్తీ వ్యాపారి. ఆటకు ఎస్కార్ట్ ఏర్పాట్లు

**అక్షరదర్బార్, వరంగల్ :**

ఆన్ లైన్ గేమ్ లు, బెట్టింగులు అనేకమందిని బలి తీసుకుంటున్నాయి. సులువుగా డబ్బు సంపాదించాలనే అత్యాశతో చాలామంది ఆన్ లైన్ గేమ్ లు, బెట్టింగుల్లో పాల్గొని పెద్ద మొత్తంలో డబ్బు పోగొట్టుకుంటున్నారు. ఆన్ లైన్ గేమ్ లు, బెట్టింగ్ ల కోసం చేసిన అప్పు తీర్చలేని స్థితిలో కొందరు ఊపిరి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఆన్ లైన్ గేమ్ లు, బెట్టింగ్ లను ప్రభుత్వాలు తీవ్రంగా పరిగణిస్తున్నాయి. బెట్టింగ్ ల నియంత్రణ కోసం కొద్ది రోజుల క్రితం రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ అధికారులతో సిట్ ను కూడా ఏర్పాటు చేసింది. ఈ క్రమంలో ప్రభుత్వ నిర్ణయాన్ని అమల్లో పెట్టేందుకు ఆన్లైన్ గేమ్లు బెట్టింగ్ లపై పోలీసు ఉన్నతాధికారులు ముక్కు పాదం మోపే దిశగా ముందుకు వెళ్తుంటే క్షేత్ర స్థాయిలోని కొందరు పోలీసులు తమ స్వప్రయోజనాలే లక్ష్యంగా భావిస్తున్నట్లు తెలుస్తుంది. దీంతో ప్రభుత్వ ఆశయం నీరుగారి పోతుండగా గేమ్ లు సీక్రెట్ గా కొనసాగుతున్నట్లు కనబడుతుంది. ప్రధానంగా వరంగల్ జిల్లాలోని ఓ మండలంలో ఈ పరిస్థితి నెలకొన్నట్లు తెలిసింది. ఆధునిక క్యాసినోలు, ఆన్ లైన్ గేమ్ లలో విస్తృతంగా ఆనందించబడే అందర్ బాహర్ (లోపల బయట) పేకాట ఇక్కడ 'ఎప్పటినుంచి అనేది కాదు పందెంలో గెలిచిందెవరు' అనే రీతిలో నడుస్తున్నట్లు సమాచారం. ప్రతిరోజు సుమారు రూ.10 నుంచి రూ.15 లక్షల వరకు ఈ ఆట ద్వారా చెల్లింపులు జరుగుతున్నట్లు తెలిసింది. పోలీస్ ఉన్నతాధికారులకు దృష్టికి వెళ్లకుండా క్షేత్రస్థాయిలోని కొందరు పోలీసుల సహకారంతో ఈ అందర్ బాహర్ పేకాట ఇటీవల కాలంగా వివిధ పండ్ల తోటలు, అడవిలో సాగుతున్నట్లు సమాచారం.

### - ఆట విధానం ఇది

అందర్ బాహర్ అనేది కార్డు గేమ్. ఇది కర్ణాటకలో ఉద్భవించింది. కట్టి అని పిలవబడే అందర్ బాహర్ పేకాట కార్డ్ గేమ్. ఈ ఆటలో 52 ప్లేయింగ్ కార్డుల ప్రామాణిక డెక్ ఉంటుంది. డీలర్ కార్డులను డీల్ చేస్తాడు. మధ్యలో ముఖం పైకి తీసిన మొదటి కార్డును జోకర్ లేదా కట్ కార్డు అంటారు. 52 కార్డులలో ఏదైనా కార్డు జోకర్ గా పని చేయగలదు. అందర్ కార్డును బహిర్గతం చేసే ముందు ఆటగాళ్లు తమ పందెం రెండు వైపులా అంటే అందర్ లేదా బాహర్ పై వేస్తారు. ఆటలో డీలర్ జోకర్ కార్డును మధ్యలో నుంచి అందర్ బాహర్ స్థానాలకు కార్డులను పంపిణీ చేస్తాడు. జోకర్ కు సరిపోయే కార్డు కనిపించినప్పుడు రౌండ్ ముగుస్తుంది. ఆ వైపు పందెం వేసిన వారు గెలుస్తారు. గెలిచిన వారికి చెల్లింపు సాధారణంగా 1:1 ఉంటుంది. ఒకే డీలర్ ఉండే ఈ ఆట బహుళ ఆటగాళ్లతో, ఒకరితో ఒకరు కూడా ఆడవచ్చు. ఆటలో పాల్గొనే వారి సంఖ్య పరిమితం కాదు. ఎక్కువమంది ఆటగాళ్లు ఉంటే ఆట అంత ఉత్సాహంగా ఉంటుందనేది ప్రచారం.

### - రోజుకో ప్రదేశంలో ఆట

నర్సంపేట డివిజన్ పరిధిలోని నేషనల్ హైవే లో గల ఓ మండలంలో ఇటీవలి కాలంగా అందర్ బాహర్ పేకాట నడుస్తున్నట్లు తెలిసింది. కొన్ని ఏజెన్సీ గ్రామాలు సైతం కలిగిన ఈ మండలంలో వరంగల్ లోని ఓ అడ్తీ వ్యాపారి అన్నీ తానై ఇక్కడ అందర్ బాహర్ పేకాటకు ముందు నిలుస్తున్నట్లు సమాచారం. ప్రతి రోజు ఒకే చోట కాకుండా రోజుకో ప్రదేశంలో ఈ పేకాట కొనసాగుతున్నట్లు తెలిసింది. మధ్యాహ్నం రెండు గంటల తర్వాత ప్రారంభమయ్యే ఈ ఆటకు సంబంధించి ప్రదేశం వివరాలు ఆటలో పాల్గొనే వారికి ఉదయం అందుతున్నట్లు సమాచారం. కొన్ని ఫోర్ వీలర్స్ ద్వారా సెలెక్టెడ్ పండ్ల తోటలు లేదా ఆయా గ్రామం సమీపంలో గల అటవీ ప్రాంతంలోని చెట్ల నీడన జరిగే ఈ ఆట సాయంత్రం 6 గంటల వరకు నడుస్తున్నట్లు సమాచారం. దీనికి కొందరు పోలీసుల సహకారం ఉన్నట్లు టాక్. సర్కిల్, సబ్ డివిజన్ స్థాయి పోలీస్ అధికారుల దృష్టికి వెళ్లకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకుంటున్నారని, పోలీసులు వస్తే ముందుగానే సమాచారం తెలిసేలా ఎస్కార్ట్, నిఘా నెట్వర్క్ నిర్వహిస్తున్నట్లు తెలిసింది. రోజూ ఈ ఆట ద్వారా రూ.10 నుంచి రూ.15 లక్షల వరకు చెల్లింపులు జరుగుతున్నాయని, నిర్వాహకుడైన వ్యాపారి తనకు ఆశించిన లాభం వచ్చేవరకూ కొంత ఆలస్యమైనా ముగించకుండా ఆట కొనసాగిస్తున్నట్లు తెలిసింది. నర్సంపేట సహా జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు ఆటలో పాల్గొంటున్నట్లు సమాచారం.



# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

- భద్రాద్రి జిల్లాలో 86 మంది లొంగుబాటు
- గత నెలలో 64 మంది సరెండర్
- నక్సలైట్లు జనజీవన స్రవంతిలో కలవాలి
- మల్టీజోన్-1 ఐజీ పీ చంద్రశేఖర్ రెడ్డి

అక్షరదర్బార్, భద్రాచలం: మావోయిస్టులకు నెల రోజుల వ్యవధిలో రెండు భారీ ఎదురుదెబ్బలు తగిలాయి. గత నెలలో 64 మంది మావోయిస్టులు లొంగిపోగా, తాజాగా ఇవాళ ఏకంగా 86 మంది సరెండర్ అయ్యారు. దీంతో మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. వీరంతా మల్టీజోన్–1 ఐజీ పీ చంద్రశేఖర్ రెడ్డి సమక్షంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్లో లొంగిపోయారు. కాలం చెల్లిన సిద్ధాంతాలను వదిలి జనజీవన స్రవంతిలో కలవాలనే పిలుపునకు తోడు, మావోయిస్టు అగ్ర నాయకుల వేధింపులు, వసూళ్లకు తట్టుకోలేక లొంగిపోయినట్లు ఐజీ పి.చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. లొంగిపోయిన వారిలో ఏసీఎం నుంచి 4, పార్టీ నుంచి 4, మిగతా వారు రకరకాల సంఘాల మిలీషియా సభ్యులు ఉన్నారని తెలిపారు. జిల్లాకు చెందిన వారు 81 మంది కాగా ములుగు జిల్లాకు చెందిన వారు ఐదుగురు ఉన్నట్లు వెల్లడించారు.

### ప్రోత్సాహకాలు అందేలా చూస్తాం

లొంగిపోయిన వారిలో ఏసీఎం సభ్యులకు ఒక్కొక్కరికి రూ. 5 లక్షలు, పార్టీ సభ్యులకు ఒక్కొక్కరికి రూ. లక్ష, మిగతా సభ్యులకు రూ. 25 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నట్లు ఐజీ పి.చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వం నుంచి వచ్చే పునరావాసంతో పాటు అన్ని ప్రోత్సాహకాలు అందేలా చూస్తామని వెల్లడించారు. మావోయిస్టుల లొంగుబాటులో కీలక పాత్ర పోషించిన కొత్తగూడెం, సీఆర్పీఎఫ్ పోలీసుల చొరవ అమోఘం అని తెలిపారు.

# మహనీయుడు జగ్జీవన్ రామ్

**హనుమకొండలో విగ్రహ ఏర్పాటుకు కృషి..**

**పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**ఘనంగా జగ్జీవన్ రామ్ 118వ జయంతి..**

అక్షరదర్బార్, హనుమకొండ: మహనీయుడు, దేశ మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండలో ఆ మహనీయుడి విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. శనివారం హనుమకొండ అంబేద్కర్ భవన్లో జగ్జీవన్ రామ్ 118వ జయంతి ఉత్సవాన్ని హనుమకొండ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్ నాగరాజు, కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ చరిత్రను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నెహ్రూ, ఇందిరాగాంధీ ప్రధానులుగా ఉన్నప్పుడు బాబూ జగ్జీవన్ రామ్ మంత్రి పదవులను నిర్వర్తించారని అన్నారు. ఆనాటి కుల వివక్షపై పోరాటం చేసిన గొప్ప చరిత్ర వారిదని పేర్కొన్నారు. బాబూ జగ్జీవన్ రామ్, అంబేద్కర్ వంటి మహనీయుల జీవితాలు, చేసిన త్యాగాలు ఎంతో గొప్పవని అన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం ఏర్పాటుకు స్థల పరిశీలన కోసం కమిటీ కృషి చేయాలని, కమిటీ నిర్ణయం మేరకు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ఏర్పాటుకు త్వరగా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ఖాన్, కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శ్రీలత, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కొంగర జగన్ మోహన్, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# పేద ప్రజలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

**పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**

అక్షర దర్బార్,తొర్రూరు : పేద ప్రజలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో దోహదపడుతుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 48 మంది లబ్ధిదారులకు సుమారు రూ.18,28,000 విలువ గల చెక్కులను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.

## క్రికెట్ జట్లకు దుస్తుల అందజేత

అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సీసీపీఎల్ క్రికెట్ క్రీడోత్సవాల సందర్భంగా ఈగల్ వారియర్స్ టీం కి టీ షర్ట్స్ ను శ్యామల ధనుంజయ్ వారి తండ్రి జగన్నాథం జ్ఞాపకార్థం అందించగా శనివారం నాడు తెలంగాణ చేనేత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు కట్కూరి నరేందర్ చేతుల మీదుగా క్రికెట్ జట్టుకు అందజేయగా కాకతీయ హై స్కూల్ జట్టుకు రాజ్ మహమ్మద్ టీ షర్టులను అందించారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ ఈగల్ వారియర్ టీమ్ క్రీడ పుణ్యంతో ఆడి మొదటి బహుమతిని గెలుచుకోవాలని ఆయన ఆకాంక్షించారు.



## ఆర్థిక సాయం అందజేత

అక్షర దర్బార్,శాయంపేట : మండలంలోని గంగిరేని గూడెం గ్రామానికి చెందిన చేంగిలి రాజమౌళి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.బాధిత కుటుంబానికి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వేముల రమేష్ ఆధ్వర్యంలో పరామర్శించి రూ.9వేలు ఆర్థిక సాయం అందజేశారు.



## శివాలయ నిర్మాణానికి భారీగా విరాళం

అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండలం నవాబుపేట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయానికి ఏలేటి రామయ్యపల్లి గ్రామానికి చెందిన ఏలేటి రాంరెడ్డి జ్ఞాపకర్థం ఆయన కుమారులు ఏలేటి రాజు–ప్రసన్న, శ్రీనివాస్– జమున దంపతులు విరాళంగా రూ.300116 శనివారం ఆలయ కమిటీకి అందించారు. కార్యక్రమంలో శివాలయ కమిటీ అధ్యక్షులు కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి,ఉపాధ్యక్షులు మోతుకూరి నరేష్, నాయకులు బిళ్ళ సత్యనారాయణ రెడ్డి, మందల రాఘవరెడ్డి,కాల్వ సమ్మిరెడ్డి,బొమ్మ శంకర్, కొక్కుల సారంగం తదితరులు పాల్గొన్నారు.





# బియ్యాం కయ్యాం !



- కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ ..
- సన్నబియ్యం పంపిణీపై క్రెడిట్ ఫైట్
- వరంగల్‌లో రేషన్ షాపులను సందర్శించిన కమలదళం
- మోడీ చిత్రపటాలు పెట్టాలంటూ నేతల డిమాండ్
- వ్యతిరేకించిన కాంగ్రెస్ శ్రేణులు ..
- రెండు పార్టీల మధ్య మాటల యుద్ధం
- రాష్ట్రంలోనూ పలుచోట్ల ఘర్షణ వాతావరణం..
- తూర్పులో మంత్రి కొండా సురేఖ బియ్యం పంపిణీ

అక్షరదర్బర్, ప్రత్యేక ప్రతినిధి: తెలంగాణలో సన్నబియ్యం పథకంపై క్రెడిట్ వార్ మొదలైంది. పేదల కోసం ఈ పథకం తెచ్చామని కాంగ్రెస్ అంటుంటే.. ఈ పథకం ఖర్చులో మెజార్టీ వాటా కేంద్రానిదే అనే వాదనను తెరపైకి తెచ్చింది బీజేపీ. పేదలకు రేషన్ బియ్యం సహా ఇప్పుడు సన్న బియ్యం పంపిణీ వరకు అన్ని పథకాలు కాంగ్రెస్ హయాంలోనే మొదలయ్యాయని అధికార పార్టీ చెబుతుంటే.. ఈ పథకం అమలు కోసం కేంద్రమే ఎక్కువ ఖర్చు చేస్తోందని బీజేపీ కౌంటర్ స్టార్ట్ చేసింది. దీంతో కొద్ది రోజులుగా ఈ అంశంపై రెండు పార్టీల మధ్య మాటల యుద్ధం కొనసాగుతూనే ఉంది. తాజాగా ఇదే అంశం వరంగల్‌లో ఉద్రిక్తత చోటు చేసుకుంది. గిర్మాజిపేటలో శనివారం సన్నబియ్యం పంపిణీ చేస్తున్న రేషన్ షాపుల్లో ప్రధానమంత్రి మోడీ ఫోటో పెట్టాలని బీజేపీ శ్రేణులు డిమాండ్ చేయగా.. కాంగ్రెస్ శ్రేణులు వ్యతిరేకించాయి. దీంతో ఇరు వర్గాల మధ్య కొద్దిసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది.

### రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు

రేషన్ షాపుల వద్ద ప్రధాని మోడీ చిత్రపటాన్ని కచ్చితంగా ఏర్పాటు చేయాలని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ డిమాండ్ చేశారు. సన్నబియ్యం పంపిణీ చేస్తున్న రేషన్ దుకాణాలను శనివారం భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లాశాఖ సందర్శించింది. బియ్యం ఇస్తోంది కేంద్ర ప్రభుత్వమేననంటూ రేషన్ లబ్దిదారులకు వివరించారు. షాపుల వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమకుమార్‌రెడ్డి చిత్రపటాలను ఏర్పాటు చూసి, ప్రధాని మోదీ చిత్రపటం ఏర్పాటు చేయకపోవడంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

### సొమ్మొకడిది సోకొకడిదా : గంట రవికుమార్

అనంతరం గంట రవికుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతీ రేషన్‌కార్డు లబ్ధిదారుడికి కేంద్రం బియ్యం సరఫరా చేస్తోందన్నారు. కార్డులోని ప్రతీ సభ్యుడికి కేంద్రం ఐదు కిలోలు ఇస్తే రాష్ట్రం కేవలం ఒక్క కిలో జతచేసి ఆరు కిలోలు ఇస్తోందని వెల్లడించారు. ఒక్క కిలో ఇచ్చినందుకే రాష్ట్రం ప్రభుత్వం తమ ఫొటోలు పెట్టుకుంటే, సింహభాగంగా ఇస్తున్న కేంద్రం ప్రభుత్వం ఫొటో ఎందుకు పెట్టరని ప్రశ్నించారు. ఇదెక్కడి న్యాయం అంటూ మండిపడ్డారు. సొమ్మొకడిది సోకొకడిదిలా ఉందని ఎద్దేవా చేశారు. రాష్ట్రం ఇచ్చే కిలో బియ్యానికి ఇంతగా హంగులు ఆర్భాటాలు చేయడం సిగ్గుచేటన్నారు. ప్రతీ రేషన్ లబ్ధిదారుడికి న్యాయం జరగాలనే వన్ నేషన్.. వన్ రేషన్ విధానాన్ని మోడీ తీసుకురావడంతో సత్ఫలితాలు వస్తున్నాయని గంట రవికుమార్ స్పష్టం చేశారు. ఇప్పటికైనా మోదీ చిత్రపటాలను రేషన్ దుకాణాల వద్ద ఏర్పాటు చేయకుంటూ బీజేపీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## దేశానికి ఆదర్శం.. కొండా సురేఖ

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం దేశానికి ఆదర్శమని అటవీ, పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. శనివారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 27వ డివిజన్ లో రేషన్ దుకాణాలను లబ్ధిదారులకు సన్న బియ్యం అందించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ నిరుపేదల కడుపు నింపాలనే ఉద్దేశంతో ప్రారంభించిన సన్నబియ్యం కార్యక్రమం ఎంతో విజయవంతం అయిందని లబ్ధిదారులు కూడా దానిని సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. గతంలో దొడ్డు బియ్యం ఇవ్వడం వల్ల దళారీ వ్యవస్థ ఏర్పడి రేషన్ బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు అమ్ముకుని సొమ్ము చేసుకునే వారిని నేడు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంతో ప్రతి లబ్ధిదారుడు సన్నబియాన్నే వినియోగించుకుంటూ అక్రమ దందాకు అడ్డుకట్ట వేసినట్లు అయిందని మంత్రి తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల మదిలో చిరస్థాయిగా నిలుస్తుందని తెలిపారు.



## ఘనంగా శ్రీసాయివాణి విద్యానికేథన్ స్నాతకోత్సవం

### అలరించిన చిన్నారుల నృత్యాలు

అక్షర దర్బార్, మల్హర్ : మండల కేంద్రమైన తాడిచెర్ల లోని శ్రీవాణి విద్యానికేథన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల 35వ వార్షికోత్సవం శుక్రవారం అంగరంగవైభవంగా నిర్వహించినట్లుగా పాఠశాల కరస్పాండెంట్ విరమనేని సంపత్ రావు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలని, క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. చిన్నారుల




నృత్యాలు అలరించాయి. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## చల్లా ధర్మారెడ్డి నివాళి..

అక్షర దర్బార్ సంగెం : సంగెం మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు మొండ్రాయి గ్రామానికి చెందిన పెండ్లి పురుషోత్తం తల్లి మాజీ సర్పంచ్ పెండ్లి కొమురమ్మ శనివారం మరణించగా విషయం తెలిసిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆమె పార్థీవ దేహానికి నివాళులు అర్పించారు. అనంతరం అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఆయన వెంట ఏనుగుల రాకేష్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి తదితరులు ఉన్నారు.



శనివారం
05.04.2025
www.aksharadarbar.com
అక్షర దర్బార్
voice of the people తెలుగు దినపత్రిక

## హరీష్ రావును కలిసిన దాసరి రవి

అక్షర దర్బార్, పరకాల : హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పెద్దకోడెపాక గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, తన్నీరు హరీష్ రావు టీం దాసరి రవి శనివారం రోజు తెలంగాణ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును సిద్ది పేటలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా దాసరి రవిని మాజీ మంత్రి సన్మానించారు.



## గీసుకొండలో ఎక్సైజ్ దాడులు

### ఐదుగురు గుడుంబా విక్రయదారుల అరెస్ట్

అక్షర దర్బార్, పరకాల : పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని గీసుకొండ మండలం గీసుకొండ, మనుగొండ, ఎలుకుర్తి గ్రామాల్లో శనివారం ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించి గీసుకొండకు చెందిన పోలేపాక సబిత, కోట స్రవంతి, ఎలుకుర్తి కి చెందిన బొడిగె దేవేంద్ర, బొల్లు సాంబ లక్ష్మి, మనుగొండ కు చెందిన ఎంబడి మల్లమ్మను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 25 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ తాతాజీ తెలిపారు. దాడులలో ఎస్సై జ్యోతి, సిబ్బంది లక్ష్మణ చారి, విజయ్ కుమార్ పాల్గొన్నారు.



## మహిళ మెడలో గోల్డ్ చైన్ అపహరణ



అక్షర దర్బార్,తొర్రూరు : మహిళ కూలి మెడలోంచి రెండు తులాల బంగారు గొలుసును ఓ దుండగుడు అపహరించిన ఘటన శనివారం తొర్రూరు పట్టణ కేంద్రంలో చోటుచేసుకుంది. వివ రాల్లోకి వెళితే... తొర్రూరు పట్టణ కేంద్రంలోని శివనగర్ కాలనీకి చెందిన కొమరమ్మ (58) అనే మూగ మహిళ కూలి పని కోసం ఉదయం అడ్డమీదికి వచ్చింది. మహిళను ఆసరాగా చేసుకున్న దుండగుడు కూలి పని ఉందని చెప్పి ద్విచక్ర వాహనంపై ఎక్కించుకొని నిర్మాణష్యమైన ప్రాంతానికి తీసుకెళ్లి మహిళను బెదిరించి బంగారు గొలుసు లాక్కెళ్ళాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.







# గొప్ప సంఘ సంస్కర్త జగ్జీవన్ రామ్

### కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి

అక్షర దర్బార్,శాయంపేట : సమాజంలో దళిత బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన యోధుడు గొప్ప సంఘసంస్కర్త జగ్జీవన్ రామ్ అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూ దిపాల బుచ్చిరెడ్డి అన్నారు. శనివారం ఆయన జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పరితపించిన మహా నుభావుడు జగ్జీవన్ రామ్ దేశ స్వాతంత్ర పోరాటంలో కీలక భూమిక పోషించడమే కాకుండా స్వాతంత్ర అనంతరం చిన్న వయసులో కేంద్ర క్యాబినెట్లో కార్మిక కమ్యూనికేషన్ మంత్రిగా పని చేసి ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కుతుంది. ఆయన జీవితం నేటి యువత ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మారపల్లి రవీందర్, చిందం రవి, దుబాసి కృష్ణమూర్తి, కట్టయ్య, మార్కండేయ, మస్క కుమారస్వామి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

### చల్లగరిగలో..

అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండలం చల్లగరిగ గ్రామ అంబేద్కర్ చౌరస్తాలో శనివారం బాబు జగ్జీవన్ రాం 118వ, జయంతి వేడుకలను సామాజిక కార్యకర్త నోముల శివశంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లూరి అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నోముల శివశంకర్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రాం భారత దేశ స్వాతంత్ర్య కార్యకర్తగా మరియు రాజకీయ నాయకునిగా 30 సంవత్సరాలు వివిధ శాఖల్లో పనిచేసి భారత దేశ ఉప ప్రధానమంత్రి గా, కేంద్ర కేబినెట్ వ్యవసాయ శాఖ మంత్రి గా పని చేసి నిస్వార్థ సేవలను అందించాలన్నారు. కార్యక్రమంలో, సిరిపెల్లి నాగరాజు, సిరిపెల్లి మురళి, మామిడి అయిలయ్య, సంగ కుమారస్వామి, నేరెళ్ల రాజు గౌడ్, రాచమల్ల సురేందర్ సగర,రేవెల్లి నరేష్ , తదితరులు పాల్గొన్నారు.

### కాటారంలో..

అక్షర దర్బార్, కాటారం: కాటారం మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డు రాజబాబు ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాన మంత్రి,దళిత వర్గాల ఆశా జ్యోతి బాబు జగ్జీవన్ రావు గారి 118వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రావ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.దళిత జాతి కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్, యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు వక్కల బాబు,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### హాజరైన మంత్రి సురేఖ

అక్షరదర్బార్, వరంగల్ : గ్రేటర్ పరిధిలోని 26వ డివిజన్లో బల్దియా ఆధ్వర్యంలో రూ. 10 లక్షల స్పెషల్ డెవలప్మెంట్ నిధులతో నిర్మించే సిఖ్ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ పనులకు శనివారం రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, నగర మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం సిక్కు సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అలాగే గ్రేటర్ వరంగల్ పరిధిలోని 27 వ డివిజన్లో రూ. 30 లక్షల బల్దియా జనరల్ ఫండ్ నిధులతో నిర్మించే కూరగాయల మార్కెట్ ఓపెన్ షెడ్ పనులకు కొండ సురేఖ శంకుస్థాపన చేశారు.

### జగ్జీవన్ రామ్ కు నివాళి

వరంగల్ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఎల్బీ కళాశాలలోని జయసేన మెమో రియల్ ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన డా.బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా మంత్రి కొండ సురేఖ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్ర మంలో నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డా.సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్డీవో కౌసల్య, జెడ్పీ సీఈవో రాంరెడ్డి, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి భాగ్య లక్ష్మీ, వివిధ శాఖల అధికారులు, దళిత సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## నాగుర్ల పరామర్శ..

అక్షర దర్బార్, పరకాల : నడికూడ మండల రైతు రక్షణ సమితి అధ్యక్షుడు వాంకే రాజు తాత రాజేశ్వరరావు మృతి చెందగా, ఆయన చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు నివాళులర్పించారు. అదేవి ధంగా పరకాల పట్టణానికి చెందిన తెలంగాణ విద్యార్థి సంఘ మాజీ అధ్యక్షుడు ఉద్యమకారుడు సూదమల్ల రజనీకాంత్ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనవెంట నాయకులు మోటె చిరంజీవి, లోకటి శ్రీనివాస్, కొర్రి నాగరాజు, వాంకే శ్రీనివాస్, జూపాక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## మహోన్నత నేత జగ్జీవన్ రామ్

### బీఆర్ఎస్ నేతలు కొప్పుల ఈశ్వర్, వినయ్ భాస్కర్

అక్షరదర్బార్, హన్మకొండ: బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి కార్యక్రమాన్ని బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హను మకొండ జిల్లా కార్యాలయం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరై జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పిం చారు. జెడ్పీ మాజీ చైర్మన్ సుధీర్ బాబు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ తాళ్లపెల్లి జనార్దన్ గౌడ్, నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నమ్మకమైన నేస్తం దేవినాథ్ ..




## విశ్వాసం, విశ్వసనీయతకు మారు పేరుగా దేవినాథ్ చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్..

- పరకాలలో 4 బ్రాంచీలతో మొదలైన ప్రస్థానం
- అనతికాలంలోనే 30 శాఖలుగా విస్తరణ..
- 4 వందల మంది ఖాతాదారుల
- నమ్మ కం చూరగొన్న డైరెక్టర్ వెల్దండి స్వామి
- కేసులు.. ఫిర్యాదులకు దూరంగా చందాదారుల్లో భరోసా..

అక్షరదర్బార్, హనుమకొండ: కేసులు, ఫిర్యాదులకు దూరంగా, విశ్వాసం, విశ్వసనీయతకు దగ్గరగా నిలుస్తోంది దేవినాథ్ చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్. హన్మకొండ జిల్లా పరకాల పట్టణంలోని మల్లారెడ్డిపల్లెలో 2017లో పురుడు పోసుకున్న సంస్థ అనతి కాలంలోనే ఖాతాదారుల నమ్మ కం చూరగొంది. 4 బ్రాంచీలతో మొదలైన సంస్థ నేడు 30కు చేరింది. రూ. 1 లక్ష నుంచి రూ. 10 లక్షల వరకు చిట్స్ నిర్వహిస్తోంది. సుమారు నాలుగు వందల మంది ఖాతాదారులకు సేవలు అందిస్తోంది. కంపెనీ ఓనర్ కం డైరెక్టర్ వెల్దండి స్వామితోపాటు మరో డైరెక్టర్ యార మల్లారెడ్డి నేతృత్వంలో రూ.లక్షల్లో టర్నోవర్ సాధించి సమగ్ర, ఆర్థిక, క్రమశిక్షణ, పారదర్శకతతో చందాదారుల్లో భరోసా నింపుతూ ముందుకుసాగుతోంది. మనీ కంటే మానవత్వమే గొప్పదని నమ్మే వెల్దండి స్వామిపైగానీ, సంస్థపై గానీ ఇప్పటి వరకు ఎలాంటి కేసుగానీ, ఖాతాదారుల నుంచి ఫిర్యాదుగానీ లేదంటే ఆశ్చర్యం కలగకమానదు. చెల్లని చెక్కులు ఇవ్వడం, కార్యాలయాల చుట్టూ తిప్పుకోవడంలాంటి చిక్కులేవీ లేకుండా నిబంధనల ప్రకారం .. 45 రోజుల్లోనే ఆన్‌లైన్‌లో ఖాతాదారుడి అకౌంట్‌కు డైరెక్ట్‌గా మనీ ట్రాన్స్‌ఫర్ చేస్తూ సంస్థపై నమ్మ కం కలిగిస్తున్నారు వెల్దండి స్వామి.











## లాక్ డౌన్ లోనూ సిబ్బందికి జీతాలు..

హన్మకొండ జిల్లా మొగుళ్లపల్లి మండలం రంగాపురం గ్రామానికి చెందిన వెల్దండి స్వామి ఇంటర్ పూర్తి చేశారు. పీయర్లెస్ సంస్థలో సుమారు 30 ఏళ్లపాటు డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా పనిచేశారు. ఆ తర్వాత స్వతహాగా వ్యాపారం ప్రారంభించారని భావించారు. ఈనేపథ్యంలోనే 2017లో పరకాల పట్టణంలో దేవినాథ్ చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ను ఏర్పాటు చేశారు. కొద్దికాలంలోనే ఖాతాదారుల నమ్మ కాన్ని నిలబెట్టుకుంటూ అంచలంచెలుగా శాఖలను విస్తరించారు. ఆఫీసులో అన్నీతానై వ్యవహిరిస్తూ చిట్స్‌ను నమ్మ కానికి మారుపేరుగా నిలబెట్టారు. కరోనా లాంటి విపత్కర సమయంలో పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలే జీతాలు ఇవ్వకుండా ఉద్యోగులను తగ్గించుకోగా... స్వామి మాత్రం తన ఆఫీసు సిబ్బందికి నెలనెలా జీతాలిచ్చి ఔదార్యం చాటుకున్నారు. పరకాలలోని స్వంత బిల్డింగ్‌లో నిర్వహిస్తున్న కార్యాలయాన్ని చందాదారురులకు ఇబ్బందులేకుండా ఉండేందుకు వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉండాలన్న కారణంతో సెలవు రోజుల్లోనూ తెరిచి ఉంచుతూ ఖాతాదారులకు సేవలందిస్తున్నారు. అకౌంటెంట్‌గా, కలెక్షన్ మెన్‌గా, డైరెక్టర్‌గా వెల్దండి స్వామి ఆల్‌రౌండర్‌గా సంస్థ పురోగతికి శ్రమిస్తున్నారు.